**మన్వీ మధు కశ్యప్**

దేశంలో తొలిసారి ఒక ట్రాన్స్‌జెండర్ మహిళా పోలీస్ ఎస్ఐగా ఎంపికయ్యారు. బీహార్‌లోని భాగల్‌పూర్ గ్రామానికి చెందిన మన్వీ మధు కశ్యప్ ఈ ఘనత సాధించారు. మన్వీ సహా ముగ్గురు ట్రాన్స్‌జెండర్లను సైతం బీహార్ ప్రభుత్వం ఎస్ఐలుగా ఎంపిక చేసింది. వారిలో ఇద్దరు పురుషులు కాగా, మన్వీ మధు ఏకైక మహిళా ట్రాన్స్‌జెండర్. జూలై 9న వెలువడిన ఎస్ఐ పరీక్ష ఫలితాల్లో వీరు ఎంపికయ్యారు.

**చక్షు యాప్:** మోసపూరిత ఫోన్ కాల్స్, మొబైల్ సందేశాలను అరికట్టేందుకు 'చక్షు యాప్'ను ట్రాయ్ జూలై 9న ప్రారంభించింది.

# పెరిగిన డిజిటల్ చెల్లింపులు - స్మార్ట్‌ఫోన్లే బ్యాంకులు

## డిజిటల్ ఆర్థిక వ్యవస్థ

- ఒకనాడు కేవలం నగదుపై ఆధారపడి కొనసాగిన భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం డిజిటల్ సాంకేతికతపై ఆధారపడి కొనసాగుతుంది. భారత ద్రవ్య పర్యావరణ వ్యవస్థలో వాట్సప్ ఉద్యమం రాబోతుందని, స్మార్ట్‌ఫోన్లే బ్యాంకులుగా మారగలవని 2015లో నందన్ నీలేకని పేర్కొనడం, నేడు అది నిజం కావడం అందరూ గమనిస్తున్న విషయం. ఈ పరిణామానికి అనుగుణంగా నేడు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానానికి, ఆవిష్కరణలకు అంతర్జాతీయ కూడలిగా భారతదేశం తన స్థానాన్ని పటిష్టపర్చుకుంటుంది.
- దాదాపు 90 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులు, రూ.461 కోట్ల యూపీఐ లావాదేవీలతో భారత ద్రవ్య సాంకేతిక విప్లవం ప్రపంచంలోని అనేక దేశాల జనసంఖ్య స్థాయిని మించి దూసుకుపోతుంది. 2003 నుంచి డిజిటల్ చెల్లింపులు దాదాపు 170 రెట్లు పెరిగాయి. ప్రధానంగా ఈ-కామర్స్ విస్తరణ, స్మార్ట్‌ఫోన్ల విస్తృత వినియోగంతో డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు సంభవిస్తున్నాయి. డిజిటల్ భారత్‌కు ముఖ్యమైన పునాదులుగా సాంకేతిక అనుసరణ దిశగా దేశాన్ని నడిపించడంలో భారీ స్వదేశీ డిజిటల్ మౌలిక సదుపాయాలు కీలకపాత్ర పోషించాయి. జన్‌ధన్ యోజన, ఈ-రూపీ, ఇండియా స్టాక్ (సార్వత్రిక డిజిటల్ మౌలిక సదుపాయాలు) వంటివి దేశంలో డిజిటల్ చెల్లింపుల భారీ విస్తరణను స్పష్టం చేస్తున్నాయి (ఉదా: 2021, జూలైలో దేశ వ్యాప్తంగా భీమ్ (బీహెచ్ఐఎం)-యూపీఐ ద్వారా రూ.302 కోట్ల లావాదేవీలు నమోదు కావడం).
- వివిధ రకాల ప్రభుత్వ సేవలు పొందడానికి ఏకైక వేదికగా ప్రారంభించిన ఉమంగ్ యాప్ ద్వారా కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయి. డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక మోసాలు, నేరాలు సమాంతరంగా పెరుగుతున్న క్రమంలో వీటిని సాపేక్షంగా తగ్గించే ప్రయత్నంలో భాగంగా పిన్ లేదా ఓటీపీ ద్వారా ఆమోదానికి అదనపు ప్రాధికారత కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దేశంలో 2010 నాటికి ముందున్న కాలాన్ని డిజిటల్ చెల్లింపుల శకం 1.0గా వ్యవహరిస్తారు. నగదు నుంచి ఎలక్ట్రానిక్ బదిలీవైపు మార్పును 2010 తర్వాత స్పష్టంగా గమనించవచ్చు. దేశ వ్యాప్తంగా 2011 తర్వాత 3జీ, 4జీ మొబైల్ సాంకేతిక వినియోగం వేగవంతమయ్యింది. ఫలితంగా డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పెరిగాయి. ఈ కాలాన్ని డిజిటల్ చెల్లింపుల శకం 2.0గా పరిగణిస్తారు.
- 2016 చివరిలో పెద్ద నోట్ల రద్దుతో దేశ వ్యాప్తంగా చెలామణిలో ఉన్న నగదులో దాదాపు 86 శాతం ఉపసంహరించబడింది. ఫలితంగా 'నెట్‌వర్క్ ప్రభావ' డిజిటల్ చెల్లింపు శకం 3.0 ప్రారంభమైంది. ఈ శకంలో భారతదేశం ద్రవ్య సాంకేతిక సాధనాల ఎగుమతికి శ్రీకారం చుట్టింది. ఇదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ వినియోగం కూడా గణనీయంగా పెరిగింది.
- కొవిడ్-19 అనివార్యంగానే డిజిటల్ చెల్లింపులకు ఆధారంగా మారింది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థను వేగవంతం చేయడంలో ద్రవ్య సాంకేతిక అంకుర సంస్థలు క్రియాశీల పాత్ర పోషించాయి. ఈ దశలో సామాన్యులకు సైతం చేరువయ్యేలా డిజిటల్ చెల్లింపు శకం 4.0 ప్రారంభమైంది. దీని ప్రభావంతో 2025 నాటికి దేశంలో డిజిటల్ చెల్లింపులు 16 రెట్లు పెరిగి డిజిటల్ లావాదేవీల విలువ రూ.54,800 కోట్లకు చేరుకోగలదని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు.
- ఆర్థిక, నియంత్రణ సంస్థలు, ప్రభుత్వం ఉమ్మడిగా సహకార ధోరణిలో ఫిన్‌టెక్ వ్యవస్థగా రూపుదిద్దుకొని ద్రవ్య సాంకేతిక రంగం ఎదుగుదలకు ఒక సమగ్రమైన, అవిచ్ఛిన్నమైన వాతావరణాన్ని అందించడం ద్వారా భారతదేశానికి ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రైవేటు రంగ సరికొత్త ఆవిష్కరణలకు అండగా నిలిచే ప్రభుత్వ మౌలిక సదుపాయాలను అందిస్తూ ఇండియా స్టాక్ (ఆధార్ డిజిటల్ చెల్లింపులు) ద్వారా ప్రభుత్వం ఒక విశిష్టమైన ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనాను ప్రపంచానికి చూపించగలిగింది. ఇండియా స్టాక్ చతుర్ముఖ వైఖరి మీద ఆధారపడి ఉంది. మొదటిది ఆధార్ ద్వారా జరిగే బయోమెట్రిక్ గుర్తింపు. రెండోది ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన ద్వారా ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా తెరిచి ఆర్థిక సమ్మిళితను నిర్మించడం. మూడోది పరిమాణం పెంచుకోగల నగదు బదిలీ వేదికలు (యూపీఐ). నాలుగోది బ్యాంకులతో పాటు ఫిన్‌టెక్ కంపెనీలను కూడా యూపీఐ డిజీలాకర్ వంటి వేదికలను వినియోగంలోకి తేవడం. 2020లో కరోనా సంక్షోభం కారణంగా ఆర్థిక కార్యకలాపాలు మందగించినప్పటికీ దేశంలో ఫిన్‌టెక్ పరిశ్రమ కరోనా సంక్షోభాన్ని తనకు అనుకూలంగా మార్చుకుంటూ ఎగుమతులను ప్రదర్శించింది. 2100కు పైగా ఉన్న ఫిన్‌టెక్ సంస్థలతో ప్రపంచంలో వేగంగా విస్తరిస్తున్న ఫిన్‌టెక్ మార్కెట్లలో అతిపెద్ద మార్కెట్‌గా రూపాంతరం చెందింది. ఫిన్‌టెక్ వాడకంలో అంతర్జాతీయ సగటు 64 శాతం కాగా దేశంలో ఇది 87 శాతం. అమెరికా, చైనా తర్వాత దేశంలో మూడో అతిపెద్ద ఫిన్‌టెక్ వ్యవస్థను కలిగి ఉన్న దేశంగా గుర్తింపు పొందింది.




**గ్రూప్-1 ప్రత్యేకం**

**జనరల్ ఎస్సే**

- ప్రభుత్వాలు ప్రగతిశీలమైన మార్పునకు అద్దం పట్టే డిజిటల్ చొరవలు తీసుకోవడం వల్ల ఫిన్‌టెక్ సంస్థలు ప్రపంచం నలుమూలలా కోట్లాది ప్రజల ఆర్థిక, సామాజిక సంక్షేమాన్ని పెంపొందించగలుగుతున్నాయి. తక్కువ ధరలోనూ పరిమాణం పెంచుకోగల సామర్థ్యమున్న డిజిటల్ పబ్లిక్ గూడ్స్‌ను అభివృద్ధి చేయడంలో దేశం ముందున్నది. ఇది సమ్మిళితాభివృద్ధిని ప్రోత్సహిస్తుంది (భారతదేశం అభివృద్ధి చేసిన కొవిన్ పోర్టల్ పబ్లిక్ గూడ్స్‌కు ఒక ఉదాహరణ).
- ద్రవ్య సాంకేతికతకు ఆకాశమే హద్దు అనే భావనను వెలుగులోకి తెచ్చిన 'ఇన్ఫినిటీ ఫోరం' అనే సంస్థ మూడు కీలక అంశాలపై దృష్టి సారించింది. అవి..

1) ప్రభుత్వాలు, వ్యాపారులతో భౌగోళిక సరిహద్దులు చెరిపేసి అంతర్జాతీయంగా ఆర్థిక సమ్మిళితిని పెంచడం ద్వారా ఫిన్‌టెక్ ఆకాశమే హద్దుగా అభివృద్ధి చెందడం
2) కొత్తగా వస్తున్న స్పేస్ టెక్, గ్రీన్ టెక్, అగ్రి టెక్ వంటి రంగాల్లో కన్వర్జెన్స్‌ను సాధించి సుస్థిరాభివృద్ధిని వేగవంతం చేయడం
3) ద్రవ్య సాంకేతికత పరిస్థితిని భవిష్యత్తులో క్వాంటమ్ కంప్యూటింగ్ ఎలా ప్రభావం చేస్తుందో, కొత్త అవకాశాలను ఎలా సృష్టిస్తుందో నిరూపిస్తుంది.

- ఫిన్‌టెక్ వల్ల ఆర్థిక రంగంలోని బ్యాంకింగ్, క్యాపిటల్ మార్కెట్స్, బీమా, ఫండ్స్ వంటి రంగాల్లోని సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. గ్రామీణ భారతం డిజిటల్ బాటలో దూసుకుపోతుంది. జామ్ (జన్‌ధన్ యోజన ఆధార్-మొబైల్) డిజిటల్ ఇండియా గ్రామీణ భారతదేశ ముఖచిత్రాన్ని మార్చేస్తున్నాయి. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ (ప్రతి ఒక్కరూ ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వాములు కావడం) అనేది ప్రభుత్వ ప్రధానమైన అజెండాగా మారుతుంది. ఇంటర్నెట్, మొబైల్ విస్తరిస్తున్నకొద్దీ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలకు డిజిటల్ వినియోగం నిలకడగా పెరుగుతుంది.
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మౌలికంగా నగదుతోనే ముడిపడి ఉంది. గత రెండు దశాబ్దాలుగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాల దృష్ట్యా బ్యాంకింగ్ కరస్పాండెంట్లు గ్రామీణ ప్రాంతాలను డిజిటల్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. డిజిటల్ లావాదేవీల పట్ల ప్రజలను చైతన్యపర్చడం, డిజటల్ ఆర్థిక అక్షరాస్యత శిబిరాల నిర్వహణ వంటివి ప్రజల్లో డిజిటల్ వినియోగాన్ని పెంచాయి.
- భారతదేశ ప్రస్తుత డిజిటల్ స్వరూపం సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీని ప్రవేశ పెట్టడానికి బలమైన సందర్భాన్ని ఏర్పర్చింది. తక్కువ ధరలో స్మార్ట్‌ఫోన్ల లభ్యత పెరగడం, తక్కువ ధరకు 4జీ డేటా వంటివి దేశంలో డిజిటలీకరణను మరింత బలోపేతం చేస్తున్నాయి. 2022-23 బడ్జెట్‌తో భారతదేశం అధికారికంగా డిజిటల్ కరెన్సీ రంగంలోకి ప్రవేశించింది. 2022-23 నుంచి బ్లాక్ చైన్, ఇతర సాంకేతికతలను ఉపయోగించి రూపాయి డిజిటల్ వెర్షన్ అయిన సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీని ప్రవేశ పెట్టడానికి అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1934కు సవరణలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. విభిన్న శ్రేణి వర్చువల్ కరెన్సీలు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేట్ డిజిటల్ కరెన్సీల వ్యాప్తి తక్కువగానే ఉంది. ఇది భారతదేశ సొంత డిజిటల్ ఫియట్ రూపాయికి బలమైన సందర్భాన్ని అందిస్తుంది.
- డిజిటల్ ఇండియా కార్యక్రమం ప్రారంభించినప్పటి నుంచి సృజనాత్మకతను ఆవిష్కరించడంలో, స్వీకరించడంలో భారతదేశం ముందంజలో ఉంది. డిజిటల్ కరెన్సీ వినియోగం విస్తృతంగా మారిన తర్వాత ప్రభుత్వ మద్దతుతో డిజిటలీకరణకు, అదే సమయంలో సత్వర ఆర్థిక సహాయానికి ఎక్కువ బహిర్గతమయ్యేలా నిర్దిష్ట జనాభాకు ఉపయోగించవచ్చు. దేశంలో ఇప్పటికే పటిష్టంగా ఉన్న డిజిటల్ మౌలిక సదుపాయాలకు ప్రోత్సాహాన్ని కల్పిస్తుందని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.
- ద్రవ్య సాంకేతిక రంగంలో దేశం గణనీయమైన పురోగతిని సాధించింది. డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని బ్యాంకులు వేగంగా స్వీకరించడం, డిజిటల్ చెల్లింపు పద్ధతులతో కూడిన సమగ్ర వ్యవస్థ ఏర్పాటు వంటి అంశాలు ఈ పురోగతికి దోహదపడ్డాయి. ఏకీకృత చెల్లింపుల వేదిక (యూపీఐ) మొదలు డజన్ల కొద్దీ డిజిటల్ చెల్లింపు అనువర్తనాల వరకు రూ-పే వంటి కార్డులు మొదలు సూక్ష్మ బ్యాంకింగ్ వరకు అనేకం ఈ వ్యవస్థలో అంతర్భాగంగా ఉన్నాయి.
- ఆర్థిక రంగంలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర రోజురోజుకూ పెరుగుతుంది. అనంత సమాచారం (బిగ్ డేటా) ప్రధానంగా వెలుగులోకి వచ్చిన మరో కీలక అనువర్తనం. డిజిటల్ మాధ్యమాల ద్వారా సాగే వ్యక్తుల కార్యకలాపాల ఆధారంగా సమాచారం అనంతంగా వెలుగులోకి వస్తుంది. ఈ మార్పుల నేపథ్యంలో నూతన అవకాశాలు-సవాళ్లు రెండింటిపై సమానంగా దృష్టి సారించాలి. ఈ దిశగా కృత్రిమ మేధస్సు, డేటా విశ్లేషణ, సైబర్ భద్రత, క్వాంటం కంప్యూటింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలు క్రియాశీల పాత్ర పోషించాలి. దీనిలో ఖాతాదారు ప్రవర్తన, కార్యకలాపాల పర్యవేక్షణ విశ్లేషణ సంబంధిత సాంకేతిక పరిజ్ఞానాల్లో కృత్రిమ మేధ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విశ్లేషణ సవ్యంగా ఉంటే ఆర్థిక, రాజకీయ, రక్షణ వంటి రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి దోహదపడుతుంది.
- ఆర్థిక మోసాల నివారణలోనూ కృత్రిమ మేధ అనువర్తనాలు అనేక విధాలుగా ఉపయోగపడుతున్నాయి. ఈ మేరకు మొదట సారూప్య నమూనాలను కృత్రిమ మేధ గుర్తిస్తుంది. అనంతరం సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలను అందిస్తుంది. ఒక నేరస్థుడు తరుచూ ఒకే పద్ధతిలో మోసాలకు పాల్పడితే కృత్రిమ మేధ సాంకేతికత భద్రత వ్యవస్థలను అప్రమత్తం చేయడమే కాకుండా చెల్లింపు వ్యవస్థలను అడ్డుకోగలదు. ఆన్‌లైన్ మోసాల వల్ల కోట్ల రూపాయలు నష్టపోవడమే కాకుండా ఆర్థిక రంగాన్ని నిర్వీర్యం చేయగల బంది సాఫ్ట్‌వేర్ (ర్యాన్సమ్‌వేర్) వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల మధ్య దేశ ఆర్థిక భద్రతకు కృత్రిమ మేధ, డేటా విశ్లేషణ, క్వాంటం కంప్యూటర్ల రక్షణ యంత్రాంగంగా నిలువనున్నాయి.
- ఖాతాదారులకు సేవలందించడంలో కృత్రిమ మేధతో కూడిన చాట్‌బాట్‌ల పాత్ర క్రమంగా విస్తరిస్తుంది. ఇవి తమకు అందుబాటులో గల సమాచారాన్ని ఖాతాదారు ప్రశ్నలను విశ్లేషిస్తూ వాటికి సమాధానం ఇవ్వగల సాఫ్ట్‌వేర్‌ను కలిగి ఉంటాయి. అదృశ్య రోబోలుగా పరిగణించబడుతున్న చాట్‌బాట్‌ల ప్రవేశం డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు భరోసాను, భద్రతను కల్పించడం నూతన అధ్యాయం.

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827



## Scholarships




**Scholarship Name : Sensodyne IDA Shining Star Scholarship Programme 2024-25**

**Description:** Haleon India, makers of Sensodyne, invites applications for the 'Sensodyne IDA Shining Star Scholar ship Programme 2024-25' to support meritorious and underprivileged BDS students across India.

**Eligibility:**

- Open to students pursuing their first year of the Bachelor of Dental Surgery (BDS) programme from government and government-funded colleges only.
- Applicants must have scored a minimum of 60% in their Higher Secondary Education.
- Successful applicants must maintain a 60% score in every semester /year to continue availing of the benefits during their 4-year course.
- The annual family income of the applicant from all sources must not be more than INR 8,00,000.

**Prizes & Rewards:** INR 4,20,000 for 4 years (INR 1,05,000 per year)

**Last Date to Apply:** 31-10-2024

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/SSPPS4